అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్స్, న్యూస్ ఎడిటర్స్, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 205 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 3 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# అమరావతిపై వైకాపా దుష్ప్రచారం

- ఎప్పుడూ లేనంతంగా కృష్ణాకు వరదపోటు
- బుడమేరుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు
- మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి,అక్షర విజేత,**

గత 5 ఐదేళ్లలో వైసీపీ పాలకుల తప్పులు, పాపాలకు మనం బాధితులమయ్యామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అమరావతిపై దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని చెప్పారు. అమరావతిపై విషం చిమ్మడం వైసీపీకి మొదట్నుంచీ అలవాటేనని విమర్శలు చేశారు.రాజధాని అమరావతికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై దుష్ప్రచారానికి వైసీపీ కుయుక్తులు పన్నుతోందని ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమనే జగన్ దుష్ప్రచారానికి కొందరు యత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కొన్ని పేటీఎం బృందాలు, పెయిడ్ ఛానళ్లు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 11.5 లక్షల క్యూసెక్కులు పోటెత్తినా అమరావతి చెక్కుచెదరలేదని అన్నారు. ప్రకాశం బ్యారేజీకి 4 బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉండొచ్చని అన్నారు. వైసీపీ నేతలు దుర్మార్గం చేయగల ఘనులేనని మంత్రి నిమ్మల రామానాయడు పేర్కొన్నారు. ఇది జగన్ ప్రభుత్వ పాలనా వైఫల్యమని చెప్పారు. బుడమేరును 35 వేల క్యుసిక్?లకు పెంచాలని టీడీపీ హయాంలో నిర్ణయించామని తెలిపారు. కేవలం 25 వేల క్యుసిక్ వరద నీరు వస్తే శాంతినగర్ వద్ద 3 చోట్ల బ్రీఛ్ అయ్యిందని తెలిపారు. మంతెన సత్యనరాయణ రాజు ఆశ్రమం వద్ద ఔట్ స్లూయిస్ 75 శాతం సరిచేశామని తెలిపారు. అక్కడ ఆ గేట్లకు కనీసం గ్రీజ్ పెట్టకపోవడం వల్ల ఆ గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. 69 నెంబరు గేట్ వద్ద కౌంటర్ వెయిట్ డ్యామేజ్ అయిందని చెప్పారు. దాన్ని తిరిగి కన్నయ్య నాయుడు ద్వారా ఆయన్ను రప్పించి గేట్?ను రిపేర్ చేయిస్తామని తెలిపారు. ఆ గేట్ కౌంటర్ వెయిట్?ను రిపేర్ చేస్తామని అన్నారు. ఫ్లడ్ తగ్గితే గేట్?ను క్లోజ్ చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. 2,3 నెలల్లో కురవాల్సిన వర్షం తక్కువ

# వరద బాధితులకు తక్షణ ఆహారం,నీరు



- డ్రోన్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు
- డ్రోన్ సర్వీసులపై సిఎం చంద్రబాబు పరిశీలన
- తోణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- సహాయక చర్యలను పర్యవేక్షించిన బాబు, లోకేశ్





**అమరావతి,అక్షర విజేత,**

ఏపీలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వరద నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం.. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. వరద ముంపుకు గురైన గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం డ్రోన్లను ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రోన్ల ద్వారా ఆహారాన్ని సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారికి



# విజయవాడ - హైదరాబాద్ రాకపోకలకు బ్రేక్

**అమరావతి,అక్షర విజేత,**

ఏపీలో భారీ వర్షాలు, వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ముఖ్యంగా విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎంతగానో ఇబ్బందిపడ్డారు. వరదల రోడ్లపైకి రావడంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై రాక పోకలు కూడా నిలిచిపోయాయి. దాదాపు 30 గంటల తర్వాత ఉపశమనం దక్కింది. రాకపోకలు పునరుద్ధరణ జరిగింది. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద వరద ప్రవాహం తగ్గింది. దీంతో ఒక్కొక టిగా వాహనాలను అధికారులు అనుమతి ఇస్తున్నారు. గడిచిన 30 గంటలుగా జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిన విషయం తెలిసిందే. నిన్న మధ్యాహ్నం నుంచి జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. పెద్ద సంఖ్య లో వాహనాలురోడ్లపై నిలిచి ఉండడంతో అధికారులు అనుమతి ఇస్తున్నారు.

# తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యం

- గరుడోత్సవం సందర్భంగా టూవీలర్లపై నిషేధం



2



# ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల నిలిపివేత

- భారీగా వరదనీరు రావడంతో పోలీసులు నిర్ణయం

**అక్షర విజేత,విజయవాడ,**

వరద ఉధృతి నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపేశారు. మరోవైపు బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడ్డాయి. ప్రజలు, వాహనాలతో అక్కడ రద్దీ వాతావరణం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజీ నుంచి 11.40 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. కాల్వలకు 500 క్యూసెక్కులు వదులుతున్నారు. మొత్తం 70 గేట్లు తెరిచి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజ్ వద్ద 24.4 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల

2లో

# ప్రజలను కాపాడడమే తక్షణ కర్తవ్యం

- క్షేత్రస్థాయిలో సిఎం, మంత్రుల పర్యవేక్షణ
- మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



**అక్షర విజేత,విజయవాడ,** వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి పరిమితులు లేకుండా ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం

2లో

### తిరువూరులో
## ఉప్పొంగుతున్న చెరువులు



**అక్షర విజేత,విజయవాడ,**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు అన్ని పరిమితికి మించి పొంగి పొర్లుతున్నాయి. వరదలు పోటెత్తుత్తున్నాయి. చెరువులు పొంగి వరద నీరు రోడ్లపై ప్రవహించడంతో పలు చోట్ల ప్రధాన రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. కొన్ని గ్రామాల మధ్య వరద రహదారులపై పొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎగువ నుంచి వరదలు రావటంతో చెరువులకు భారీగా గండిపడి వరద నీరు పంట పొలాలను ముంచెత్తాయి. తెలంగాణలో కురిసిన భారీ వర్షాల కారణంగా తిరువూరు ప్రాంతంలోని అన్ని చెరువులు పరిమితికి మించి ప్రవహిస్తున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో అక్కపాలెం కనుకుల చెరువు వంతెన రహదారిపై భారీ వృక్షాలు వంతెనపై అడ్డంగా పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తిరువూరు - మచిలీపట్నం రహదారిపై వాగు వరద రోడ్డుపై ప్రవహించడంతో తిరువూరు ఎస్సై సత్యనారాయణ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

### ప్రకాశం బ్యారేజ్‌పై
## వాహనాల నిలిపివేత

నుంచి వరద ఉధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ మహోగ్రరూపం దాల్చింది. ఇప్పటికే ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తుంటే.. కృష్ణమ్మ మహోగ్రరూపం దాల్చిందన్న విషయం జనం గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఇంత భారీ స్థాయిలో వరద రావడం ప్రకాశం బ్యారేజి చరిత్రలో ఇదే మొదటిసారి. ఇప్పటికే ప్రకాశం బ్యారేజ్ వద్ద రెండవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 11,39,351 క్యూసెక్కులుగా ఉంది. భారీ వరదలతో రైల్వేశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణ కెనాల్ జంక్షన్ నుంచి కృష్ణానది మీదుగా రైళ్లను డెడ్ స్లో చేసి నడుపుతున్నారు. మరోవైపు బ్యారేజీ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నందిగామ మండలం అంబర్ పేట, ఐతవరం, కీసర వద్ద హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపైకి భారీగా నీరు చేరింది. దీంతో రాకపోకలు బంద్ అయ్యాయి.

### పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా
## మంగవరంలో రక్తదాన శిబిరం





**అక్షరవిజేత,పాయకరావుపేట.**
జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సంధర్భంగా పాయకరావుపేట మండలం మంగవరంలో రక్తదాన శిబిరము నిర్వహించారు. మంగవరం జనసేన నాయకులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగ పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి , జనసేన నాయకులు తోట నగేష్ ఈ యొక్క కార్యక్రమమును ప్రారం భించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో బర్త్డే కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్ , మంగవరం గ్రామశాఖ అధ్యక్షులు కట్టా దొరబాబు, దొడ్డిపట్ల శ్రీను, మామిడి శ్రీను, పేపకాయల లింగాలు,ఏలూరి నాగేశ్వరరావు రావు, ఆరుగుల రమేష్, జెజెవి రమణ, జియ్యని దొర, అడపా రమేష్, కట్టా నరసయ్య , పార్టీ సీనియర్ నాయకులు సైపిరెడ్డి జగ్గన్నదొర, జనసేన పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షుడు యగదాసు నానాజీ, కర్రి బాబురావు, పార్టీ వీర మహిళ నారపురెడ్జి పద్మావతి, జనసేన పార్టీ పాయకరావుపేట టౌన్ అధ్యక్షులు ఆచంట దొర, టిడిపి నాయకులు దేవవరపు ఆనందం, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతిపై వైకాపా దుష్ప్రచారం

గంటల్లో 24 గంటల్లో కురవడం వల్ల ప్రమాదం సంభవించిందని వివరించారు.వరద ప్రభావం లేని జిల్లాల మంత్రులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. అన్ని సరిహద్దు జిల్లాల నుంచి ఫుడ్ పాకెట్స్ అందించాలని నిర్ణయించామని అన్నారు. ఇంత ఎఫెక్టివ్‌గా ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లడుతున్నారని మండిపడ్డారు. బోటులు వచ్చి ప్రకాశం బ్యారేజీకి తగలడం వెనుక కుట్ర ఉందమోనని చెప్పారు.. ఇప్పుడు తమ ప్రయారిటీ కాదని చెప్పారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం తమ లక్ష్యమని చెప్పారు. ఫేక్, పేటైఎం న్యూస్ మీరు నమ్మొద్దని అన్నారు. ప్రజలు పిలిస్తే పలికే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా రాజధానిపై వైసీపీది విషప్రచారమని విమర్శలు చేశారు. ఆయన ప్రతిపక్షంలో ఓకే అని తర్వాత 3 ముక్కలట ఆడారని అన్నారు. హైదరాబాద్, చైన్నై చిన్న వర్షానికి మునిగిపోతున్నాయన్నారు. అమరావతి ముంపు లేని ప్రాంతమని స్పష్టం చేశారు. అబద్దాలు, అసత్యాలు నిత్యం వైసీపీ చెబుతోందని విమర్శలు చేశారు. ప్రకాశం బ్యారేజి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. ఫ్లడ్ తగ్గితే గేట్ క్లోజ్ చేయడానికి ఇబ్బంది లేదని అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌ను అనుకొని విజయవాడ, గుంటూరు, సిటీ ప్రజలు ఉన్నారని తెలిపారు. సాయం అందించడంలో ఆలస్యం లేకుండా చూస్తున్నామని చెప్పారు. పులిచింతల, ప్రకాశం బ్యారేజికి మధ్య లోకల్ క్యాచ్ మెంట్ నుంచి 5 లక్షల క్యూసిక్‌లు వచ్చాయన్నారు. ఫ్యూచర్‌లో ఇలాంటి ఫ్లడ్ వచ్చినప్పుడు బుడమేరుకు శాశ్వత పరిష్కారం చూడాలని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

11.80 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణా నదికి వస్తుంది. ఇది కృష్ణానది చరిత్రలోనే అతి ఎక్కువ ఫ్లడ్ అన్నారు.. పరిపాలనాదక్షుడు చంద్రబాబు సీఎంగా ఉండటంతో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గత 5 ఏళ్ల జగన్ పాలనలో జలవనరుల శాఖ తీవ్ర నిర్లక్ష్య ఫలితమే బుడమేరుకు వరద అన్నారు.. ఇవాళ రాత్రికి బుడమేరుకు పడిన మూడు గండ్లను పుడుస్తామన్న ఆయన.. ఇందు కోసం అధికారులు తీవ్రంగా పనిచేస్తున్నారని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీ గేట్లకు బొట్లు తగిలి గేట్లు కొంత దెబ్బతిన్నాయన్నారు. గేట్ల నిపుణు మరమత్తులు చేయనున్నారు. ప్రస్తుతానికి గేట్లు వలన ఇబ్బంది లేదన్నారు. అతి తక్కువ గంటల్లో భారీగా వర్షం పడింది. వరద ప్రభావం లేని అధికారులను విజయవాడకి తెప్పిస్తున్నాం అన్నారు. చుట్టూ పక్కల నగరాల నుంచి ఫుడ్ ప్యాకెట్లను రప్పిస్తున్నాం. ప్రకాశం బ్యారేజీకి ఒకేసారి నాలుగు బోట్లు గుద్దుకోవడం వెనుక కుట్ర కోణం లేకపోలేదు అనే అనుమానాలు వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లు అలాంటి వాళ్లే అని ఆరోపించారు..

# తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యం

**తిరుమల,అక్షర విజేత,**
తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. గరుడసేవ రోజున భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో రెండురోజుల పాటు ఘాట్ రోడ్డుపై ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం విధించింది. అక్టోబర్ 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో అతి ముఖ్యమైన గరుడ సేవ 8వ తేదీన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుంచి అక్టోబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహనాలను అనుమతించమని టీటీడీ తెలిపింది. ఈ విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని కోరింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఏడాది పొడువునా 450 ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్ఠత ఉన్నది. అక్టోబర్ 3న ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో స్వామివారు ఉదయం, రాత్రి వేళ్లల్లో ఒక్కో వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 4న సాయంత్రం 5.45 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం జరుగుతంది. బ్రహ్మోత్సవాలకు ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు.ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతారు. ఈ సందర్భంగా రుత్వికులు వేదమంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూచుడతారు. ఇక రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు పెద్దశేష వాహన సేవపై తిరుమాడ వీధుల్లో విహరిస్తారు. రెండోరోజైన 5న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, రాత్రి 7 గంటల నుంచి 9 వరకు హంస జరుగుతుంది. 6న ఉదయం సింహ వాహనసేవ, రాత్రి ముత్యపు పందిరి, నాలుగో రోజున ఉదయం కల్పవృక్షం వాహనం, రాత్రి సర్వభూపాల వాహన సేవపై శ్రీవారి భక్తులను అనుగ్రహిస్తారు. ఐదోరోజున ఉదయం మెహినీ



అవతారం, సాయంత్రం 6.30 గంటల నుంచి 11.30 గంటల వరకు శ్రీవారి గరుడ వాహనంపై భక్తకోటిని కటాక్షిస్తారు. ఉత్సవాల్లో ఆరో రోజున ఉదయం హనుమంత వాహనసేవ, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు స్వర్ణ రథం, రాత్రి 7 నుంచి 9 వరకు గజ వాహన సేవ జరుగుతుంది. ఏడో రోజున ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చందప్రభ వాహన సేవలను నిర్వహిస్తారు.ఎనిమిదో రోజున ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ జరుగుతుంది. చివరి రోజైన తొమ్మిదో రోజున ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చక్రస్నానం, రాత్రి 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

# వరద బాధితులకు తక్షణ ఆహారం,నీరు

డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో డ్రోన్‌లను అధికారులు పరిశీలించారు. అలాగే ఫుడ్ బాస్కెట్స్ తీసుకెళ్లే విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ డెలివరీ విధానాన్ని సీఎంకు ఐ అండ్ ఐ సెక్రటరీ సురేష్ కుమార్ వివరించారు. 8 నుంచి10 కేజీల వరకు ఫుడ్, మెడిసిన్, నీటిని డ్రోన్ల సరఫరా చేయొచ్చని సురేష్ కుమార్ తెలిపారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ సరఫరాపై సుముఖత వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు ఎన్ని వీలుంటే అన్ని ఫుడ్ డెలివరీ డ్రోన్లను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. వరద సహాయ చర్యల కోసం నేవీ హెలీకాప్టర్లు రంగంలోకి దిగాయి. ఇప్పటి వరకు నేవీ నుంచి మూడు హెలీకాప్టర్లు వచ్చాయి. హకింగ్‌పేట ఎయిర్ బేస్ నుంచి మరో నాలుగు హెలీకాప్టర్లు బయలుదేరాయి. వరద ముంపు ప్రాంతాల్లో హెలీ కాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీరు సరఫరాకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు 2,97,500 మందికి ఆహారం, మంచినీరు అందజేశారు. నిరాశ్రయుల కోసం విజయవాడ నగరంలో 78 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా 17 చోట్ల రోడ్లు తెగిపోయాయి. దీంతో అధికార యంత్రాంగం పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రస్తుతం 11,41,276 క్యూసెక్కుల ప్రవాహం వచ్చిచేరుతోంది. వరద బాధితులకు ఆహారం, మంచినీరు పంపిణీ కార్యక్రమాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. మరోవైపు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి నారా లోకేశ్ తాజా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. వరద అంచనా, బోట్ ఆపరేషన్, ఆహారం, తాగునీరు పంపిణీ, విద్యుత్ సరఫరాపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 109 బోట్ల ద్వారా



ఆహారం, తాగునీటి సరఫరాతో పాటు బాధితుల తరలింపు కొనసాగుతోంది. వరద ప్రభావిత ప్రాంతాలైన సింగ్‌నగర్, రామలింగేశ్వర నగర్ తదితర ముంపు ప్రాంతాల నుంచి 15వేలకు పైగా నిరాశ్రయులను తరలించారు. భారీ వరద కారణంగా పనిచేయకుండా నిలిచిపోయిన సెల్ టవర్స్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. విజయవాడలోని 49 ప్రాంతాల్లో 1,39,815 ఇళ్లకు నిలిచిపోయిన విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సహాయక చర్యలకు సంబంధించి వివిధ ప్రభుత్వ విభాగాధిపతులకు బాధ్యతలు అప్పగించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని లోకేశ్ సమీక్షిస్తున్నారు. డ్రోన్ల సహకారంతో వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలను గుర్తిస్తూ ఆదేశాలు ఇస్తున్నారు.

# ప్రజలను కాపాడడమే తక్షణ కర్తవ్యం

ఇక్కడే ఉంచి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక మంత్రికి రెండు డివిజన్లు చొప్పున సమన్వయ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. విజయవాడలో పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి లోకేశ్ ఉండి సమన్వయం చేస్తున్నారన్నారు. ఊహించనిస్థాయిలో వరద వచ్చింది. గత ఐదేళ్లలో కాలువల్లో పూడికలు తీయకపోవడం, నదిలో కలిసే మార్గాలన్నీ మూసుకుపోయినా నిర్లక్ష్యంగా ఉండటంతో ఈ పరిస్థితి వచ్చింది.

వరద ఉధృతి తగ్గించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. బాధితులకు సంబంధించిన ఆహార సరఫరా, సహాయ, పునరావాస కార్యక్రమాలకు షరతులు, నిబంధనలు అడ్డురాకూడదని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర హోంమంత్రితోనూ ఆయన మాట్లాడారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చేస్తున్నారు. ప్రభుత్వం తమ బాధ్యతను మించి పనిచేసే లక్ష్యంతో ముందుకెళ్తోంది‘ అని పయ్యావుల కేశవ్ అన్నారు.

# కొద్దిపాటి వర్షానికే చిలకలూరిపేట రోడ్లన్నీ ఒకప్పుడు జలమయం

**రికార్డు స్థాయిలో రెండు రోజులు వర్షం కురిసిన చిలకలూరిపేట రోడ్లపై చుక్క నీరు నించోలేదు**

**కాలువల్లో సిల్ట్ తీయించడం... కాలువలపై ఆక్రమణలు తొలగించటం లో ఎమ్మెల్యే పుల్లారావు కృషి అభినందనీయం**

**అక్షర విజేత చిలకలూరిపేట**

వర్షాలు వచ్చినప్పుడల్ల చిలకలూరిపేట పేరు చెప్పగానే పట్టణంలోని అనేక కాలనీలో నీరు నించోటం ప్రధాన సెంటర్లయిన కళామందిర్ సెంటర్, కె బీ రోడ్డు, పురుషోత్తపట్నం అడ్డరోడ్డు, సంజీవ్ నగర్, సుబ్బయ్య తోట, ఆర్ వి ఎస్ సివిఎస్ హైస్కూల్ రోడ్డు, గౌడ పాలెం, పెదనందిపాడు రోడ్డు అనేక ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోయి వాగులను తలపింపజేసేది.



## గతంలో సిల్టు తీయక వాటాలు పంచుకున్న అధికారులు

గత మూడు వారాల క్రితం చిలకలూరిపేటలో ఒక గంట పాటు వర్షం కురిస్తే పై చెప్పిన ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. దానికి కారణం గతంలో మున్సిపల్ అధికారులు కాలువల్లో సిల్టు తీయకుండా అక్కడక్కడ నామమాత్రంగా కాంట్రాక్టర్ల ద్వారా సిల్ట్ తీయించడం అధిక మొత్తంలో బిల్లులు డ్రా చేసి వాటాలు పంచుకున్న వైనమే ఎక్కువగా ఉంది.

## మున్సిపల్ అధికారులతో సమీక్షలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రతిపాటి

అయితే గత మూడు నెలల నుండి చిలకలూరిపేటలో పరిస్థితి మారిపోయింది. చిలకలూరిపేటకు ఎమ్మెల్యేగా ఎన్నికైన పత్తిపాటి పుల్లారావు తనదైన శైలిలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని తలంచి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. చిలకలూరిపేట పట్టణంలో ఎక్కడ వర్షపు నీరు మురుగు నీరు వుండటానికి వీలులేదని అధికారులతో మాట్లాడారు. చిలకలూరిపేట పట్టణంలో సిల్టు, మురుగునీటి సమస్యలపై ఎమ్మెల్యే ప్రతిపాటి ఫోకస్‌రోజు చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పట్టణంలోని సమస్యలపై దృష్టి సారించారు. ప్రధాన వీధులను పరిశీలించారు. వర్షం నీరు రోడ్లపై నిలవడానికి కారణాలను తెలుసుకున్నారు. వెంటనే చిలకలూరిపేట పట్టణంలోని ప్రధాన కాలువలు వర్షం నీరు నిల్చుంటున్న కాలువలోని సీల్టు తీయమని మున్సిపల్ అధికారులను ఆదేశించి ఆయన స్వయంగా పరిశీలించారు. అయితే చిలకలూరిపేట పట్టణంలో సిల్టు తీయటానికి, వీధి దీపాల మార్చుడానికి ఫండ్ లేదని మున్సిపల్ అధికారులు చేతులెత్తేశారు.

## ప్రధాన సమస్యలకు 90 లక్షల నిధులు తెచ్చిన ఎమ్మెల్యే

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సుమారు 90 లక్షల రూపాయలు నిధులు తెప్పించారు. ఈ నిధులతో





చిలకలూరిపేట పట్టణంలో ఇబ్బందులు లేకుండా చేయాలని తలంపుతో కాలువల్లో సీల్టు తీయడం, పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం, వీధిదీపాలు వెలగటంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. దీంతోపాటు కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టారు. కాలువలపై ఆక్రమణలు, సిల్టు తీయించడంతో భారీ వర్షానికి చుక్కనీరు రోడ్లపై నించోలేదు ఎవరు చెప్పినా వినకుండా కాలువలు పై ఉన్న ఆక్రమణలు తొలగించడం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించటంతో శిల్టు తీయడంతో ఇప్పుడు చిలకలూరిపేటలో చుక్క వర్షం నీరు ఎక్కడ నించోలేదు. 50 సంవత్సరాల్లో పడనంత వర్షం ఒక్క రెండు రోజులు చిలకలూరిపేటలో కుంభవృష్టిగా కురిసినా గాని ఒక చుక్క నీరు చిలకలూరిపేట పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఇళ్ల మధ్య నుంచోక పోవటంతో చిలకలూరిపేట పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఒక గంట కురిస్తేనే వాగులను తలపించిన చిలకలూరిపేటేనా ఇది అని ఆశ్చర్యపోయారు. ఎక్కడ వర్షపు నీరు రోడ్లపై వుండకపోవడంతో చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి చేస్తున్న కృషిని అందరూ అభినందించారు.

# పవన్ వ్యక్తిత్వమే ఆయన్ను ఎప్పుడూ ప్రత్యేకంగా నిలబెడుతుంది: ప్రత్తిపాటి

**పవన్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు, పాల్గొన్న ప్రత్తిపాటి**

**గణపవరం, చిలకలూరిపేటలో రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం, అన్నదానం**

**అక్షర విజేత గణపవరం చిలకలూరిపేట**

సుదీర్ఘ సినీ, రాజకీయ ప్రస్థానంలో తన వ్యక్తిత్వంతోనే ప్రత్యేకతను, కోట్లాదిమంది అభిమానులు , కార్యకర్తల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని కొనియాడారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా జన్మిస్తుంటారని అందుకే అభిమానులు పదిలంగా గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా గణపవరంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక మండలనేని ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్‌తేజ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పవన్‌కల్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం గణపవరంలోని శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జడ్పీ ఉన్నత పాఠశాల, చిలకలూరిపేట ఎన్టీఆర్‌నగర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జనసేన రాష్ట్ర నాయకులు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో 52ఎకరాల్లో 1,565 మొక్కలు నాటారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన పార్టీ నాయకులు, పవన్‌కల్యాణ్ అభిమానులు పాల్గొని మొక్కలు నాటారు. చిలకలూరిపేటలోని 3 అన్న క్యాంటీన్లలో పవన్‌కల్యాణ్ పేరు మీద అన్నదానం చేశారు. ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌లో పేదలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి, జనసేన నాయకులు భోజనాలు వడ్డించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మె ల్యే ప్రత్తిపాటి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్, యువ నాయకులు చరణ్‌తేజ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈరోజు రక్తదాన శిబిరంతో పాటు స్థానిక 3 అన్న క్యాంటీన్లలో ఈరోజు భోజనాలు చేసే వారందరికీ కూడా తోట రాజా రమేష్ ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారని అన్నారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు పట్టణంలో రాజా రమేష్, చరణ్‌తేజ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈరోజు హడావుడి లేకుండా కేక్ కట్ చేయడం లేదని, ప్రతిగా సమాజానికి ఉపయోగపడేలా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారన్నారు. అన్న క్యాంటీన్లలో రూ. 5కి అందిస్తున్న అల్పాహారం, భోజనాలను జనసేన ఆధ్వర్యంలో ఉచితంగా అందించడం జరిగిందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే దాంట్లో భాగంగా పవన్‌కల్యాణ్ పిలుపుమేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వంలో సందర్భోచితంగా ప్రజల గురించే ఆలోచించే నాయకుడు పవన్‌కల్యాణ్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు చాలా ఉన్నతంగా ఉంటాయని, ఒక మాట మీద నిలబడే నాయకుడు పవన్‌కల్యాణ్ అని చెప్పారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు తీసుకొని బాపూజీ కలల కన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు అహర్నిశలు పాటుబడుతున్నారని పేర్కొన్నారు. గ్రామసీమలే దేశానికి పట్టుగొమ్మలు అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారని అన్నారు. పవన్‌కల్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి రాష్ట్రానికి మంచి నాయకత్వం అందించే నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.







# ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

## మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**అక్షర విజేత చిలకలూరిపేట**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరాన్ని జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో గణపవరం గ్రామంలోని మండలనేని ఫంక్షన్ హాల్ లో రెడ్ క్రాస్ రక్తదాన శిబిర నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలనికోరారు. జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఇటువంటి రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు ఎన్నో చేయాలని జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త రాజా రమేష్ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం. లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలు . జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామంలోని జనసేన జండా స్థూపం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి నాయకులందరూ కలిసి కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలుమాటి నాని, పి.లక్ష్మణ్, జన సైనికులు దెయ్యాల సతీష్, కోణాల గౌతం, పాక మురారి, హరి కిషోర్, గ్రామ టిడిపి నాయకులు నున్న చిన్ని, యాగంటి వెంకటరత్నం, నున్న నాగు, దెయ్యాల మురళి, సుమన్, శేఖర్,మెంటిమి శ్రీను,మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జల వనరులపై ఐదేళ్ల నిర్లక్ష్యానికి నిదర్శనం... ఈ వరదలు: ప్రత్తిపాటి

## తూబాడు, చిరుమామిళ్లలో ముంపునకు గురైన పొలాలు పరిశీలించిన ప్రత్తిపాటి





**అక్షర విజేత తూబాడు చిరిమామిళ్ల**
అయిదేళ్ల వైకాపా పాలనలో జలవనరులపై చూపిన నిర్లక్ష్యం, పెరిగిన పూడికలు, ఆక్రమణలకు నిదర్శనమే ప్రస్తుత వరదల బీభత్సం అని ఆవేదన వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రవ్యాప్తంగా వాల్టా చట్టం అమలును కనీసం పట్టించుకోక పోవడం, వాగులు వంకల్ని కబ్జా చేయడం, ఇసుకను కొల్లగొట్టడం వల్లనే భారీ వర్షాలతో నష్టం పెరిగిందని వాపోయారు. సోమవారం నాదెండ్ల మండలంలో వరద ముంపు ప్రాంతాలు, దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. గణపవరం ఎస్టీ కాలనీ వద్ద కుప్పగంజి వాగు పొంగి పలువురు ఇళ్లలోకి నీరు చేరింది. అక్కడ బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. అవసరమైన సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కుప్పగంజి వాగులో పేరుకుపోయిన వ్యర్థాలు, ముళ్లకంపను యుద్ధప్రాతిపదికన తొలగించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం తూబాడు, చిరుమామిళ్లలో వరద ముంపునకు గురైన పొలాలను పరిశీలించారు. వరదనీరు వచ్చి చేరడంతో పత్తి చేలల్లో నీరు నిల్వ ఉంది. నిల్వ ఉన్న నీటి పారుదలకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే మీడియాతో మాట్లాడిన ఆయన ప్రస్తుత వరదలు ఆక్రమణల తొలగింపు అవసరం, ఆవశ్యకతను గుర్తు చేశాయన్నారు. అధికారులు కూడా ఆ దిశగా దృష్టి పెట్టాలన్నారు.

# ఎర్నాగూడెంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుద.కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్ర బాబు ఉపసర్పంచ్ నరహరిశెట్టి దొరబాబు ఎంపీటీసీ సభ్యులు గంగవరపు రత్నావతి బొంతా చినబాబు వైసిపి నాయకులు నరహరిశెట్టి సుధాకర్ గాడి పెద్దిరాజు రాపాక సత్యనారాయణ కాట్నం రాంబాబు బళ్ల సత్యనారాయణ పుట్టా ప్రసాద్ మట్టా సత్యనారాయణ పేరూరి చిన వీర్రాజు జడ్డు గోవింద్ గుదే రాజు జువ్వల ఆనంద్ బోడపాటి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# దివంగతనేత డాక్టర్ వైయస్ఆర్ కు ఘన నివాళి

## వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే ఘన నివాళి

**బిసంక్షేమ ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైయస్సార్**
**బిరౌతు సూర్య ప్రకాశరావు,**
**డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మేడపాటి షర్మిల**



**అక్షర విజేత.రాజమహేంద్రవరం,**
ఎన్నేళ్లయినా డాక్టర్ వైయస్సార్ పాలనా స్మృతులు చెక్కు చెదరని, దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా చైర్మన్ మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తిలక్ రోడ్డు పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సోమవారం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.



కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..సంక్షేమ, ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన పాలన జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముందుగా మాట్లాడుతూ వైయస్సార్ జ్ఞాపకాలు చెక్కుచెదరలేదని, చేవెళ్లలో మొదలుపెట్టిన పాదయాత్రతో ప్రజా సమస్యలు తెలుసుకుని సంక్షేమ, ఆరోగ్య ప్రదాతగా చిరస్థాయిగా జనం గుండెల్లో నిలిచారన్నారు. గుండె ఆపరేషన్ల ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడారన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపకల్పన చేసి జనం గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ కుమార్, వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, కార్పొరేటర్లు బి త్రిమూర్తులు, అనిల్, స్వరూప్, జంగం సుబ్బారావు, విజయ్ కుమార్, వంకాయల సత్తిబాబు, బాల శ్రీధర్, సుంకర అంజి, దాసరి సాంబశివరావు, ప్రసాద్, అన్నపూర్ణ, రాజు, జి భాస్కర్, మార్గాన్ని బుజ్జి, ఎం శ్రీనివాసరావు, రామకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# దేవరపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత, దేవరపల్లి**
రైతు బాంధవుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు దేవరపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, జి జనార్దన్ రావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్ రావు, జడ్పీటీసీ పి. స్వర్ణలత, సొసైటీ మాజీ చైర్మన్, కవల శ్రీను, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు. ఎంపీటీసీ. పి రామలక్ష్మి. వెలగా శ్రీను, వార్డ్ మెంబర్ పచ్చ రాంగోపాల్, మహాలక్ష్మి తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు కే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండలంలోని కృష్ణం పాలెం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు జన్మదినం పురస్కరించుకుని అన్నదానాన్ని చేశారు ఈ కార్యక్రమము మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాట్నం గణేష్, అని శెట్టి గంగరాజు, కంబాల సత్తిబాబు, కృష్ణం పాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్, పోతుల కనకరాజు తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు





# నల్లజర్ల మండలంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, నల్లజర్ల**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం గ్రామం లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి. నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు




# దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

## ఘన నివాళులర్పించిన భీమవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం. సీతా రామ్...

## రాజన్నకు మరణం లేదు... ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి...





అక్షరవిజేత,భీమవరం :

దివంగత ముఖ్యమంత్రి డా" వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి పురస్కరించుకొని భీమవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో గునుపూడి సమీపంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ డా"వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయనకు మరణం లేదు ఆంధ్రప్రదేశ్ కు ఆయన చేసిన సేవలు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి కొన్ని లక్షల మందికి ఉచిత వైద్య సదిపాయం కల్పించిన మహొన్నత వ్యక్తి మరియు ఫీజు రియంబ ర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన మహా నాయకుడు మన రాజన్న మరియు రైతులకు ఉచిత కరెంటును తీసుకొచ్చి కొచ్చిన మహానేత రైతు బిడ్డ మన వైయస్సార్ భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ ని అన్నపూర్ణ గా గుర్తింపు తెచ్చిన మహానేత మన వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం ఆయన మరణం యావత్తు భారతదేశానికి తీరంలోటు అని సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో భీమవరం నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతారామ్, మద్దాల సాయికుమార్, బోనం.రవి కుమార్, ఏ.వి .రామరాజు వీర వాసరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడపాటి సాగర్ గంజాల సుబ్రమణ్యం, కొల్లి సత్య శ్రీనివాస్, మహమ్మద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రాయలం లో ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు... వినాయక హాస్పిటల్ వారిచే మెగా రక్తదాన శిబిరం...

**ఉచిత వైద్య శిబిరం..**

**జనసేన స్తూపాలు ఆవిష్కరణ...**

**మొక్కలు పంపిణీ-వన మహొత్సవం...**

**ప్లాస్టిక్ నిర్మూలల్లో భాగంగా జ్యూట్ బ్యాగుల పంపిణీ...**



**అక్షర విజేత భీమవరం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరాన్ని జనసేన యువ నాయకులు టౌన్ జనరల్ సెక్రెటరీ పత్తి హరి వర్ధన్ ఆధ్వర్యంలో రాయలం గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరం వినాయక హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలనికోరారు. జనసేన పార్టీ యువ నాయకులు టౌన్ జనరల్ సెక్రటరీ పత్తి హరివర్ధన్ టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కోళ్ల రామచంద్రరావు (అబ్బులు)ఇటువంటి రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్ర మాలు ఎన్నో చేయాలని జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం జనసేన టి.డి.పి కూటమి నాయకుల ఆధ్వర్యంలో రాయలం గ్రామ సెంటర్లో జనసేన జెండా స్థూపాలు ఆవిష్కరణ మరియు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో టౌన్ జనరల్ సెక్రెటరీ పత్తి.హర్ష వర్ధన్, టిడిపి ప్రెసిడెంట్ గూసిడి. సూరిబాబు,కూన.శ్రీనివాస రావు, వీరమల్లు .శ్రీను, మెల్ల.ప్రవీణ్, యర్రం శెట్టి. శివకృష్ణ,విజయ ప్రవల్లిక ధారా బత్తుల నాగ శ్రీనివాస్. కనకరాజు ,సతీష్ ,తోట.నాగు,తోట శ్రీని వాస్ ,చినిమిల్లి. ప్రతిభ భాస్కర్ రావు, శంకు.సుబ్రహ్మ ణ్యం, కాటూరి.శివ శంకర్ , గౌతమ్,శ్రీవల్లి పూర్ణిమ జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని నివారిద్దాం -పర్యావరణాన్ని కాపాడదాం. వై రమేష్, కళాజాత బృందం

**అక్షర విజేత: ఏలూరు 02:9:2024.**

కాలుష్యం నియంత్రించడం ద్వారా పర్యావరణాన్ని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చుదని కళాజాత కళాకారుడు వై రమేష్ తన బృందం చే కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు విశదపరిచారు. ఏలూరు ఆర్టీసీ బస్టాండ్ నందు కాలుష్య నియంత్రణ మండలి వారి ఉత్తర్వుల మేరకు పర్యావరణ పరిరక్షణ కొరకు అందరం పర్యావరణానికి మేలు చేకూర్చే మట్టి వినాయక విగ్రహాలని ఉపయోగిద్దాం. కెమికల్స్ కలిసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాల వలన అనేక రకమైన అనర్థాలు జరుగుతాయని అవి కాలుష్య కారకాలని నీటిలో కరిగే స్వభావం వాటికి లేదని, మట్టి విగ్రహాలను వాడటం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని వెంటనే కరిగిపోయే గుణం ఉందని అందుచేత పర్యావరణానికి హాని ఉండదని తమ కళా ప్రదర్శన ద్వారా తెలియజేశారు. దీనిని ప్రయాణికులందరూ తిలకించి వారిలో వారు చర్చించుకొనుట గమనార్హం. ఆర్టీసీ



యాజమాన్యం కళాబృందం వారి ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# చింతలపూడిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి

**అక్షర విజేత: చింతలపూడి** చింతలపూడి పట్టణం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ శ్రేణులు దివంగత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జి కంభం విజయరాజు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని, తరువాత వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తండ్రి బాటలో నడిచి పేద ప్రజలకు సంక్షేమం అందించడంలో ముందున్నారని, ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కంభం విజయ రాజు, మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి, జడ్పీటిసి ములుగు మాటి నీరజ, ఎంపీపీ రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవరపల్లిలో పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని గబ్బర్ సింగ్ ఫ్రీ రిలీజ్



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని దేవరపల్లి రామనాథ్ మల్టీప్లెక్స్ థియేటర్లో గబ్బర్ సింగ్ సినిమా ఫ్రీ రిలీజ్ చేశారు ఈ కార్యక్రమాన్ని దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్, కేకులు కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడుకంబాల సత్తిబాబు ,చీకట్ల వెంకట్రావు.నున్న చిన్ని చప్పటి శివ నాగ ప్రసాద్,మాదవరపు వెంకటేశ్వరరావు,పొలమటి లక్ష్మణ్ (నాని) తదితర జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక కేజీ ఐదు రూపాయలు మాత్రమే

## కోటగుమ్మం వద్ద వైఎస్ఆర్సిపి వినూత్న నిరసన





## ఉచిత ఇసుక విధానాన్ని ఎండగట్టిన మాజీ ఎంపీ మార్గాని భరత్ నిరసనలో పాల్గొన్న పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు

**అక్షర విజేత, రాజమహేంద్రవరం**

ఉచిత ఇసుక పేరుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లారీ ఇసుక 3 వేలకు విక్రయించడం జరుగుతోందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం విఫలం చెందిందని, ఉచిత ఇసుక బూటకం అంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ ఉచిత ఇసుక కేజీ ఐదు రూపాయలు మాత్రమే అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక కోటగుమ్మం వద్ద సోమవారం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వినూత్న నిరసన నిర్వహించాయి. తోపుడు బండ్లపై ఇసుక రాశిగా పోసుకుని కేజీల చొప్పున తూకం వేస్తూ కేజీ 5 రూ. లకు విక్రయిస్తూ వినూత్న నిరసన ప్రదర్శించారు. ఉచిత ఇసుక కేజీ ఐదు రూపాయలు మాత్రమే నని, ఉచిత ఇసుక అమ్మబడును అంటూ.. ఈవీఎం ప్రభుత్వం కేజీ ఇసుక ధర 5 రూపాయలు.. ఈవీఎం ఎమ్మెల్యే ఒక అనకొండ.. ఫ్రీ ఇసుక లారీ 30వేలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనకు దిగారు. కార్యక్రమంలో రుడా చైర్మన్, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్య ప్రకాష్ రావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, రాజమండ్రి పార్లమెంటరీ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కానుబోయిన సాగర్, వైఎస్ఆర్సిపి నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, మాజీ కార్పొరేటర్ లో మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, బిల్డర్ చిన్న, అన్నపూర్ణ రాజు, మార్తి నాగేశ్వరరావు, వట్టికూటి కృష్ణవేణి, అనంతలక్ష్మి, కడలి వెంకటేశ్వరరావు, గణేష్,

# ఘనంగా ఎల్ఐసి 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత, గోకవరం.**

గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాంచ్ మేనేజర్ కే విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. మొదటగా ఎల్ఐసీ నిగం గీతం ఆలపించి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ 1956వ సంవత్సరం సెప్టెంబర్ ఒకటో తేదీన సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రారంభించిన ఎల్ఐసి సంస్థ దిన దిన అభివృద్ధి చెంది ఇప్పటికి ఆరు లక్షల కోట్ల నికర ఆస్తులు కలిగి,40 కోట్ల పాలసీదారులతో 2048 బ్రాంచీలు,15 70 సాటిలైట్ ఆఫీసులు,ఎనిమిది జోనల్ ఆఫీసులు,113 డివిజనల్ ఆఫీసులు, 1,20,000 మంది ఉద్యోగులతో,13 లక్షల 50 వేల మంది ఏజెంట్లతో శాకోప శాఖలుగా విస్తరించి భారతదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఏకైక సంస్థ భారత జీవిత బీమా సంస్థని తెలియజేశారు.ఈ ఉత్సవాలు ఐదు రోజులు జరుగుతాయని దీనిలో భాగంగా మూడవరోజు స్కూల్, కాలేజీ విద్యార్థులకు క్విజ్,వ్యాసరచనపోటీలు,నాలుగవ రోజు ఎల్ఐసి ఉద్యోగస్తుల పిల్లలకు,ఏజెంట్లు పిల్లలకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు,ఐదవ రోజు గురుపూజోత్సవం సందర్భంగా ఏజెంట్లకు గురువులైన డెవలప్మెంట్ ఆఫీసర్స్ సన్మాన కార్యక్రమం, ఆరవ రోజు వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్కూలు మరియు కాలేజీ విద్యార్థులకు బహుమతుల ప్రధానము జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎల్ఐసి సంస్థలో 32 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందిస్తున్న స్వరాజ్యలక్ష్మి ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ



కార్యక్రమంలో ఏబీయమ్ వి విజయ్ కోటేశ్వరావు, ఏవో ఎలిపే శ్రీనివాస్, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ మురళి,సెక్రెటరీ ఎం రవీంద్ర,రాధాకృష్ణ,లీలా కృష్ణ,డెవలప్మెంట్ ఆఫీసర్స్ చంద్రమౌళి, బాలాజీ,ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా,కరిబండి నాగేశ్వరరావు,పడమటి నాగేశ్వరరావు,తాటికొండ సుబ్రమణ్యం,కరి బండి విష్ణు,మసి ముక్కుల రామకృష్ణ, అడపా శివరామకృష్ణ,కే సుమంగళి,గోలి బాబ్జి,మెప్పెల్లి జయరాజు తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

## రాజకీయాలలో విప్లవం సృష్టించిన అసమాన దార్శనికుడు పవన్ కళ్యాణ్

## జనశ్రేయస్సు కోసం ప్రతిధ్వనించిన నగారా పవన్ కళ్యాణ్

**మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

**మరో మహాదయానికి వేకువ పవన్ కళ్యాణ్**

**సామాన్యజన పరిరక్షణే పవన్ కళ్యాణ్ సిద్ధాంతం జనసేన పార్టీ**

**పెంటేల బాలాజి ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకులు**

**అక్షర విజేత చిలకలూరిపేట**

రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసం కాదు.. మార్పు కోసం అని గట్టిగా చాటిచెప్పిన నాయకుడు పవన్ కల్యాణ్ అని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్టీ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సినిమా నటుడిగా, రాజకీయ నాయకుడిగా, ఒక సాధారణ పౌరుడిగా, ఫిలాసఫర్‌గా.. తనకంటూ ఒక ప్రత్యేకతతో చరిత్రలో తనకి కొన్ని పేజీలు ఉండేలా చేసుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. “కొన్నిసార్లు రావడం లేటు కావొచ్చేమో గానీ, రావడం మాత్రం పక్కా” అంటూ తన గెలుపును ముందే ప్రకటించిన పవన్ కల్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలే చేస్తానని చెప్పి, ఆ తరహాలోనే రాజకీయాల్లో కొత్త వరవడి ప్రవేశపెట్టారని వెల్లడించారు. పవన్ కళ్యాణ్ అది ఒక సునామీ అని, ఆయన మాట ఓ ప్రభంజనమని, ఒక్క పిలుపు ఇస్తే వేల అభిమానులు కదులుతారని వెల్లడించారు. సేవల వైపే పయణం..

ఏ విపత్తు తలెత్తినా ముందుగా స్పందించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసేన అధికార ప్రతినిధి కన్న రజని చెప్పారు. గతం నుంచి రాజకీయాలను ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించిన వవన్ ఆ దిశగానే ముందుకు సాగుతారని, అభిమానులు, జనసేన నాయకులను సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా కార్యోన్ముఖుల్ని చేస్తారని పేర్కొన్నారు. ఎప్పుడూ సమకాలీన సమస్యలపై స్పందిస్తూ.. తనను ఇంతటి వాడిని చేసిన జనం ఆపదలో ఉంటే మొదట స్పందించేది ఆయనన్నారు. . కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ద్వారా పేదల అభ్యున్నతి కోసం తన వంతు సాయంగా విరాళాలు అందించారని గుర్తు చేశారు. జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి మాట్లాడుతూ రాష్ట్ర



ఉపముఖ్యమంత్రిగా ప్రస్తుతం భారీ వర్షాలతో అకస్మాత్తుగా విరుచుకుపడిన వరదలు ముంచెత్తడంతో పవన్ కల్యాణ్ తన అభిమానులకు, పార్టీ శ్రేణులకు వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారని వెల్లడించారు. ముంపు ప్రాంత ప్రజలకు రక్షిత మంచినీరు, ఆహారం, వైద్య సదుపాయాలను కల్పించాలని సూచించారని పేర్కొన్నారు. వరదల్లో నిరాశ్రయుల్కెన ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, జనసేన వైద్య విభాగం నుంచి పునరావాస కేంద్రాల వద్ద వైద్యసేవలు, అవసరం అయిన వారికి మందులు పంపిణీ, వరద సహాయక కార్యక్రమాల్లో నిమగ్నమైన అధికారులకు, సిబ్బందికి సహాయక చర్యల్లో స్వచ్ఛందంగా సహకారం అందివ్వాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం బాలాజి ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 2000 వేలు మొక్కలు నాటారు. పలు సేవా కార్యక్రమాల్ల, బాలాజి పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బండికట్ల రాజగోపాల్ టీడీపీ నాయకులు సింగ్ అజిత్‌కుమార్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

**టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు. యనమల రామకృష్ణుడు**

**అక్షర విజేత కోటనందూరు.** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ముంపు బారిన పడిన గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.భారీ వర్షాలకు తాండవ,పంపా నదులు పరవళ్ళు తొక్కి వేలాది ఎకరాల్లోని పంట పొలాలు నీటి మునిగాయని, లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడిన విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన యనమల రామకృష్ణుడు,సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పెద్దాపురం ఆర్డీవో సీతా రామారావుతో సహాయక కార్యక్రమాలపై ఫోన్లో సంభాషించిన యనమల వరద బాధితులకు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.తొండంగిమండలంలో దివీస్, అరబిందో, పోర్ట్ వంటి సంస్థలను సహాయక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.తాండవా,పంపా జలాశయాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న యనమల నీటి మట్టాలను రేయింబవళ్లు నిరంతరం పరిశీలించాలన్నారు.వరద తగ్గుముఖం పట్టిన వెంటనే పంటలు న్టాలపై అంచనాలువేయాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు.



## శరవేగంగా ఆర్చి నిర్మాణ పనులు



**అక్షర విజేత గణపవరం**

నాదెండ్ల మండలం గణపవరం ,జాతీయ రహదారి ప్రక్కన ఉన్న మెయిన్ రోడ్డు ముఖ ద్వారం వద్ద నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపు 12న్నర లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ ద్వారానికి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేరు పెట్టనున్నారు. గ్రామ పెద్దలు కెల్లంపల్లి అచ్చయ్య, గాలి బుచ్చయ్య, కంచర్ల శ్రీను పర్యవేక్షణలో గ్రామస్థుల సహకారంతో ఈ ఆర్చి నిర్మాణం చేపట్టారు. ఈ నెలాఖరుకు నిర్మాణం పూర్తి చేయనున్నట్టు కెల్లంపల్లి అచ్చయ్య తెలిపారు. ఇక్కడ అధునాతన సిసి కెమేరాలు అమర్చనున్నట్టు నాదెండ్ల ఎస్సై పుల్లారావు తెలిపారు.

## అధికారులతో కలిసి వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే దివ్య. బాధితులకు అండగా ఉంటామనిహామీ.







**అక్షర విజేత కోటనందూరు.**

భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల కు రైతులకు అండగా ఉంటామని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తాండవ నది తీర ప్రాంతంలో ఉన్న రెల్లీ కాలనీ వరద ముంపుకు గురవడంతో ఎమ్మెల్యే దివ్య ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఓదార్చరు. వారికి ఆహార పొట్లాలు అందజేశారు. వరద ఉధృతి తగ్గినప్పటికీ రానున్న రెండు రోజుల్లో మరల తుఫాన్ హెచ్చరికలు ఉన్నాయని నదీ పరివాహక ప్రాంతానికి వృద్ధులు పిల్లలు దూరంగా ఉండాలని ఆన్నారు. ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. తుని మండలం హంసవరం, జిల్లేడుపాడు గ్రామాల్లో వరద బాధితుల ను పరామర్శించారు. పంట పొలాలు ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని, పంట నష్టానికి అధికారులను పంపించి అంచనా వేయించి నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తొండింగి మండలం పెరుమాళ్ళ పురం పంచాయతీలో లోతట్టు ప్రాంతాలకు పడవపై వెళ్ళి వరద బాధితులను పరామర్శించారు. వారికి ఆహార పొట్లాలు అందజేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జల వనరులు వ్యవసాయ శాఖ అధికారులతో వరద ఉధృతిని పరిశీలించారు. రైతులకు ఈ ఇబ్బందులు ఎందుకని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే దివ్య ప్రశ్నించగా చెరువులలో కాలువల్లో పూడికలు తీయకపోవడం వలన వరదలు వచ్చేయని పూడిక తీతకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం వలన జరిగిందని తెలిపారు. పూడికతీత పనులకు ప్రతిపాదనలు పంపిస్తే నిధులు రాబడతామని అన్నారు.

## పెదమిరం లో ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ 54 పుట్టినరోజు వేడుకలు...

## ఏ ఎస్ ఎం బ్లడ్ బ్యాంక్ వారిచే మెగా రక్తదాన శిబిరం...

### ఉచిత వైద్య శిబిరం..
### జనసేన స్తూపాలు ఆవిష్కరణ...
### మొక్కలు పంపిణీ-వన మహోత్సవం...

**అక్షర విజేత భీమవరం:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పెదమిరం జనసేన కార్యకర్తలు ఆధ్వర్యంలో పెదమిరం గ్రామంలో ఏ ఎస్ ఎన్ బ్లడ్ బ్యాంక్ వారిచే మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉండీ శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణం రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలనికోరారు. ఇటువంటి రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్ర మాలు ఎన్నో చేయాలని జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం జనసేన టి.డి.పి కూటమి నాయకుల ఆధ్వర్యంలో పెదమిరం గ్రామ సెంటర్లో జనసేన జెండా స్థూపాలు ఆవిష్కరణ మరియు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులురఘురామ కృష్ణంరాజు, ఉండి ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు తెలుగుదేశం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు పెదమిరం గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వ రరావు ,జయ రామ కృష్ణ జనసేన అధ్యక్షుడు, అనిల్ రావూరి మండల ప్రధాన కార్యదర్శి, శేషుబాబు గ్రామ ప్రధాన కార్యదర్శి మావుళ్ళు జి.రాజేష్, నాగరాజు జనసేన మండల అధ్యక్షులు రాము కోరా. రామ్మూర్తి బిజెపి మండల అధ్యక్షులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.







## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడాకులు



**అక్షరవిజేత,రామకుప్పం:-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ సమన్వాయ కర్త అధ్యక్షులు నరేష్ మరియు మండల అధ్యక్షులు హరీష్ అధ్యక్షతనలో చెక్ పోస్ట్ సర్కిల్ నుండి ఆటో స్టాండ్ వరుకు భారీ ర్యాలీగా మరియు అత్యంత వైభవంగా కేక్ కట్ చేసి మరియు యానాది కాలనీ లో బట్టల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది ఈ వేడుకలు లో చిత్తూరు జిల్లా కార్యదర్శి రామమూర్తి, వేణు, మునెప్ప, జనసేన నాయకులు శ్రీకాంత్, భాస్కర్, పవన్, రఘురామ్, గంగాధర్, సహీన్ షా, మునెప్ప, మహేష్, తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, విశ్వ, రవి, వెంకటరమణ, బాలు,సురేష్, బి జె పి నాయకులు రాజసింహ, వెంకటేష్, ఆనంద్, మరియు ప్రభాస్ ఫాన్స్ రాము తదితరులు పాల్గున్నారు.

## ఘనంగా స్వర్గీయ డాక్టర్

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు.



**అక్షర విజేత ,గోకవరం.**
మండల కేంద్రమైన గోకవరంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు,జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ ముఖ్యఅతిథిగా తోట నరసింహం పాల్గొని గోకవరం పాత బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో బడుగు, బలహీన వర్గాలు నిరుపేదలకు ఎన్నో ఉపకారమైన సంక్షేమ పథకాలు అందించిన ప్రధాత అని ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జల యజ్ఞం వంటి ఎన్నో పథకాలు అందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు తోట నరసింహం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీరాంజీ, వైసిపి నాయకులు దాసరి చినబాబు, వరసాల ప్రసాద్,గుల్లా ఏడుకొండలు, మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, బదిరెడ్డి రాంబాబు, బత్తుల శ్రీను, రైతు జోగేశ్వరరావు,తోలేటి రాంప్రసాద్,నారాలశెట్టి నరసయ్యా అక్షింతల రాజా,బిజ్జి రాజు, బత్తుల నానాజీ,పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైయస్ రాజశేఖర్ రెడ్డి

**అక్షరవిజేత, రామకుప్పం:-**
మండలంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని ఆయన ప్రవేశపెట్టిన 108 104 ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్మెంట్ మరెన్నో ప్రవేశపెట్టినటువంటివని ఇప్పుడు యావత్ భారత దేశంలో అంతా వ్యాపించి ప్రజలకు సేవలు చేస్తున్నారని ఇంతటి మహత్తర కార్యక్రమం నంది పలికిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని తరువాత వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తండ్రి బాటలో నడిచి పేదలకు సంక్షేమందించడంతో ముందున్నారని ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి జెడ్పిటిసి సభ్యులు నితిన్ రాఘవరెడ్డి మండల ఎంపీపీ సుబ్రహ్మణ్యం కొకన్వీనర్ చంద్ర రెడ్డి మరియు వైఎస్ఆర్ సీపీ



సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పచ్చదనంతోనే ప్రగతికి రక్షణ... జనసేన నాయకులు శేషపు మణికంఠ...

**అక్షరవిజేత,భీమవరం :**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యులు కనకరాజు సూరి, ఉండి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు ఆదేశాల మేరకు ఉండి గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు తాసిల్దార్ , పంచాయితీ , సచివాలయ కార్యాలయాల్లో జనసేన నాయకులు శేషపు మణికంఠ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జనసేన నాయకులు శేషపు మణికంఠ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాబోయే భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. మానవాళి మనుగడ మొక్కల పెంపకం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ఎండిఓ ఎస్ రవీంద్ర, డిప్యూటీ తాసిల్దార్ ఎస్ వీరాస్వామి నాయుడు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడి వర్షాలు సరైన సమయంలో కురిసేందుకు సహకరిస్తాయి అన్నారు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించగలమని లేని పక్షంలో భవిష్యత్ తరాలు మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవు కార్తీక్ ఏఎస్ఓ సిహెచ్ రామారావు ,కొల్లి చిట్టి వెంకన్న , పాలవలస ప్రసాద్ సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది , తెలుగు యువత నాయకులు జంగం సురేష్ పాల్గొన్నారు





## అరట్లకోటలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అక్షరవిజేత,పాయకరావుపేట**
.మండలంలోని అరట్లకోటలో సోమవారం ఎపి డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో బర్త్ డే కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలోనూ, రోడ్డుకు ఇరువైపులా మారేడు, నేరేడు, మామిడి, శ్రీగంధం, కదంబం, రేలా, దేవ కాంచనం, సీతా, ఉసిరి వంటి పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్ , పార్టీ సీనియర్ నాయకులు సైపిరెడ్డి జగ్గన్నదొర, జనసేన పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షుడు యగదాసు నానాజీ, పార్టీ వీర మహిళలు నారపురెడ్డి పద్మావతి, గీశాల పద్మ, మానవెలితి సీతా మహాలక్ష్మి, అరుణ, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, కుందూరు కుమార్, జనసేన పార్టీ పాయకరావుపేట టౌన్ అధ్యక్షులు ఆచంట దొర, గర్లంక నానాజీ, గర్లంక శివ, నడిగట్ల వరప్రసాద్, తూము వీరబాబు, పూసర్ల ఈశ్వరరావు, పాలపర్తి రమణ, గట్టెం శివ, తుమ్మల నాని, దొమ్మేటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టంలో ఉన్న విజయవాడ ప్రజలకు అందరు సాయం చేయాలి: ప్రత్తిపాటి

## చిలకలూరిపేట, అద్దంకి నుంచి విజయవాడ వరద బాధితులకు ఆహారం, నీరు

**అక్షర విజేత చిలకలూరిపేట**

వరద ముంపులో చిక్కుకున్న విజయవాడ ప్రజలకు తోచిన సాయం అందించడం అందరు తమ బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. వారు బావుండాలని ప్రార్థించడంతో పాటు ఆకలి తీర్చేందుకు ఏదోఒక రూపంలో సహాయపడితే అంతకు మించిన మేలు మరొకటి ఉండదన్నారు. 50ఏళ్లలో ఎన్నడూ లేని వర్షాలకు వరద గుప్పిట చిక్కుకున్న విజయవాడలో ముంపు బాధితులకు పంపిణీ చేయడానికి చిలకలూరిపేట, అద్దంకి నియోజకవర్గాల నుంచి సోమవారం ఆహారం, నీరు తరలించారు. కేఎస్ఆర్ మిత్రమండలి ఆధ్వర్యంలో 3 వేలమందికి, చిలకలూరిపేట తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో వెయ్యిమందికి అవసరమైన ఆహార పదార్థాలు, మంచినీటి బాటిళ్లు పంపించారు. ఆహార పదార్థాల రవాణా వాహనాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దగ్గరుండి పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి వరదలో చిక్కుకున్న నిరాశ్రయులకు, నిద్రల్లేని రాత్రులు గడుపుతున్న పేదలకు ఆహారం అందించేందుకు గ్రానైట్ వ్యాపారం నిర్వహిస్తున్న కేఎస్ఆర్ మిత్రమండలి సభ్యులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. 3 వేలమందికి సరిపడా వెజిటేబుల్ బిర్యానీ, పెరుగన్నం, మంచినీటి బాటిళ్లు అందిస్తున్నారన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలకు వాటిని చేరవేస్తామన్నారు. ఆహారం సరఫరా విషయమై విజయవాడ ఎంపీ కేశినాని చిన్నితో మాట్లాడటం జరిగిందని, ఏ ప్రాంతాల్లో పంపిణీ చేయాలో చెప్పాలని అడిగామని, ఆయన ఒక నెంబర్ ఇచ్చి



వారిని సంప్రదించాలని సూచించారన్నారు. మంచి మనసుతో ముందుకొచ్చిన కేఎస్ఆర్ మిత్రమండలి సభ్యులను పేరుపేరునా అభినందిస్తున్నానని తెలిపారు. చిలకలూరిపేట తహసీల్దార్ హుస్సేన్ నేతృత్వంలో మరో వెయ్యిమందికి భోజనాలు పంపించడం జరిగిందన్నారు. చిలకలూరిపేట, అద్దంకి నియోజకవర్గాల నుంచి మొత్తం 4 వేలమందికి భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారన్నారు.

# కట్టలేరు వాగు ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడి

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

ఎన్.టి.అర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరు వాగు ఉధృతిని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. సుమారు 20 గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి .ఎన్నిసార్లు మరమ్మత్తు పనులు చేపట్టిన వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. శాశ్వత ప్రాతపదికన రూ.25 కోట్ల తో పూర్తి స్థాయి బ్రిడ్జి నిర్మించాలి ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎన్డీయే కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు ఉన్నారు. ముందుగా తిరువూరు మండలం మల్లేల పిల్ల వాగు వరద ఉధృతిని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పరిశీలించారు. ఏ కొండూరు మండలం గోపాలపురం తండాలో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ తండాలో సమస్యలను తెలుసుకున్నారు.ఎ .కొండూరు మండలం ఎ కొండూరు గ్రామం ముంపుకు గురైన ఎన్టీఆర్ కాలనీ ని పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.గంపలగూడెం మండలం తునికపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డ్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించి పవన్ కల్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి



**అక్షరవిజేత,పాయకరావుపేట.**

దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి కార్యక్రమం సోమవారం పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా రాజాం మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి కంబాల జోగులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద ప్రజలు సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం స్వర్ణయుగంలా గడిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, పార్టీ ప్రచార పబ్లిక్ వింగ్ జిల్లా అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబూరావు, జెడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఎంపిపి ఇసరపు తాతారావు, పాయకరావుపేట పిఎసిఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజేశ్ ఖన్నా, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను, సత్యవరం ఎంపిటిసి కొంతం నరేష్ (దివాణం), పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్ (బాబీ), పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ , పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు యజ్జల సత్యనారాయణ (అన్నవరం), అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షుడు తూము రమణ, పాల్మేన్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు హరిబాబు, ఫిషరీస్ సొసైటీ ఛైర్మన్ ముత్తి అర్జున్, ఎస్ నర్సాపురం నాయకులు పల్లెల వెంకట్, మండలంలోని పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసిలు, పెద్ద సంఖ్యలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం వాటర్ బాటిల్స్ పంపిణీ

**అక్షర విజేత, విస్సన్నపేట**

ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు వరద బాధితులను ఆదుకోవడానికి అందరూ ముందుకు రావాలని టిడిపి నేత డాబా శ్రీనివాసరావు సోమవారం పిలుపునిచ్చారు. స్థానిక లలిత సూపర్ బజార్ సౌజన్యంతో విజయవాడ వరద బాధితులకు 5 వేల వాటర్ బాటల్ లను అందచేశారు. తహసీల్దార్ కె. లక్ష్మి కల్యాణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకు ఆకుల రాధాకృష్ణ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాంబారు నాగలక్ష్మి ,మురుగుల ప్రసాద్ , డిప్యూటీ తహసీల్దార్ మోతియా వీఆర్వో పార్థసారథి, నాయకులు షేక్ బహదూర్ భాషా, పలగాని మాధవరావు ,రెడ్డి వెంకటేశ్వరరావు, రెడ్డియ్య, పర్వతం రామకృష్ణ, షేక్ ఖాదర్ బాషా, మేసపాం నవీన్ తదితరులు పాల్గొన్నారు




# పల్నాడు జిల్లాలో సెప్టెంబర్ 3 విద్యా సంస్థలకు సెలవు



**అక్షర విజేత నర్సరావుపేట**

సెప్టెంబర్ 3వ తేదీ మంగళవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రేపు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలు అమలు చేయాలని ఆదేశించారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అక్షరవిజేత, శ్రీశైలం** ప్రాజెక్టుదశ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్ మరియు ఐటిఐ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు బిజెపి నాయకులు గిల్లి వెంకటేశ్వర్లు సోమిశెట్టి మల్లికార్జునరావు టిడిపి నాయకులు సుబ్బారెడ్డి ఉమామహేశ్వరరావు సుబ్బారావు మల్లికార్జునరావు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అమూల్యమైన సేవలందిస్తోన్న విద్యా సంఘం: ప్రత్తిపాటి





చిలకలూరిపేట విద్యా సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట పట్టణంలో పేద విద్యార్థులకు అవసరమైన విద్యా బుద్ధులతో పాటు ఆర్థికంగా చేయూత అందిస్తున్న విద్యాసంఘం సేవలు అమూల్యమైనవని ప్రశంసించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. విద్యా సంఘం ఆధ్వర్యంలో ఎంతోకాలంగా డీఆర్ఎన్ఎన్ డిగ్రీ కళాశాల, ఆర్వీఎస్ సీవీఎస్ ఉన్నత పాఠశాలలు నిర్వహిస్తూ పేదవర్గాల వారి ఉన్నతికి, వారి కలలు నెరవేర్చుకునేందుకు సాయం చేస్తున్నారని అభినందించా రు. చిలకలూరిపేట విద్యా సంఘం నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యా సంఘం అధ్యక్షుడిగా తేళ్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, కార్యదర్శిగా మైలవరపు శివానందకుమార్, సంయుక్త కార్యదర్శిగా బేతంచర్ల రామకోటేశ్వరరావు, కోశాధికారిగా బచ్చు రామలింగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిలకలూరిపేటలోని ఎమ్మెల్యే ప్రత్తిపాటి నివాసంలో వారంతా కలిశారు. ఈ సందర్భంంగా నూతన కార్యవర్గ సభ్యులను ప్రత్తిపాటి సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్నరోజుల్లో ఈ సంఘం ద్వారా మరింత మంది విద్యార్థులకు మేలు జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.